క్లుప్తంగా

గుంటూరు జిల్లా కోర్టులో ఎన్నికల కోలాహలం

గుంటూరు లీగల్‌: గుంటూరు జిల్లా కోర్టులో ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. మార్చి నెలాఖరులో నిర్వహించనున్న గుంటూరు బార్‌ అసోసియేషన్‌ ఎన్నికల నేపథ్యంలో అధ్యక్ష పదవికి నలుగురు అభ్యర్థులు హోరా హోరీగా ప్రచారాన్ని ప్రారంభించారు. వైస్‌ ప్రెసిడెంట్‌గా ఇద్దరు అభ్యర్థులు, జనరల్‌ సెక్రటరీకి ఇద్దరు అభ్యర్థులు, ట్రెజరర్‌ పదవికి ఇద్దరు, లేడీ రిప్రజెంటేటివ్‌ పదవికి ఇద్దరు, లేడీ ఎగ్జిక్యూటివ్‌ పోస్ట్‌ కి ఇద్దరు ప్రచారంలో ఉం డగా మిగిలిన పోస్టులకు పోటీ చేయటానికి పలువురు న్యాయవాదులు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఎలక్షన్‌ తేదీ మార్చి చివరి నాటికి ప్రకటించగా అందుకు సంబం ధించిన నిబంధనలు త్వరలో నోటిఫికేషన్‌ ద్వారా విడుదల చేయనున్నారు.

ఎమ్మెల్సీ ఆలపాటికి సత్కారం

నగరంపాలెం: పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గుంటూరులోని ఆయన కార్యాలయంలో ఏపీ విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నాయకులు బుధవారం సత్కరించారు. విశ్రాంత పోలీసు అధికారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆలపాటి హామీ ఇచ్చారని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకాని సత్యనారాయణ తెలిపారు. సన్మానించిన వారిలో జిల్లా గౌరవాధ్యక్షుడు వెలంకి లక్ష్మీనారాయణ, విశ్రాంత ఎస్పీలు భూపాలరెడ్డి, వైవీ నాయుడు, ఉపాధ్యక్షులు ఎ.రఘురామ్‌, ఎం.రంగప్రసాద్‌ ఉన్నారు.

నోషనల్‌ ఇంక్రిమెంట్‌ మంజూరు కోసం కేసులు గుర్తింపు


డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ

లక్ష్మీపురం: రైల్వే బోర్డు ఉత్తర్వుల ప్రకారం గుంటూరు డివిజన్‌లో నోషనల్‌ ఇంక్రిమెంట్‌ మంజూరు కోసం గెజిటెడ్‌తో సహా మొత్తం 447 కేసులు తాత్కాలికంగా గుర్తించినట్లు డీఆ ర్‌ఎం ఎం.రామకృష్ణ బుధవారం తెలిపారు. ప్రధాన బెంచ్‌ ఆదేశాల ప్రకారం గత ఏడాది డిసెంబర్‌ 3, ఈ ఏడాది జనవరి 23వ తేదీ నాటికి అర్హత ఉన్న వారికి వర్తింపజేయ నున్నట్లు పేర్కొన్నారు. నివాస చిరునామాకు పెన్షన్‌ చెల్లింపు ఉత్తర్వులు పంపించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా డివిజన్‌ పర్సనల్‌ బ్రాంచ్‌ పేజీలో ఉద్యోగుల తాత్కాలిక జాబితా అప్‌లోడ్‌ చేయబడిందని వివరిం చారు. కావున గుంటూరు డివిజన్‌లోని సంబం ధిత విశ్రాంత ఉద్యోగులందరూ గమనిం చాల్సిందిగా కోరారు. వివరాలకు 9701379605లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

దంత సంరక్షణ కీలకం

నేడు జాతీయ దంత వైద్యుల దినోత్సవం

- ఆధునిక జీవనశైలితో పెరుగుతున్న దంత సమస్యలు
- ప్రాథమిక దశలో గుర్తిస్తే చెక్‌పెట్టవచ్చు
- దంత వైద్యంలో ఆధునిక పద్ధతులు



గుంటూరు మెడికల్‌: మనిషి ఆహారాన్ని తీసుకోవ డంలో దంతాలు కీలకం. నోటి ద్వారా దంతా లతో నమిలి తింటాం. దంతాలు సహకరించ కపోతే ఆ బాధ వర్ణించటం కష్టం. ఆధునిక జీవన శైలికి అలవాటు పడిన ప్రజలు దంత సమస్య లను ఎదుర్కొంటున్నారు. ఆహార అలవాట్లు సక్రమంగా లేకపోవడం, కొద్దిపాటి సమస్య ఉన్న ప్పుడు పట్టించుకోకపోవడంతో దంత సమస్యలు పెద్దవిగా మారుతున్నాయి. జనా భాలో సుమారు 90 శాతం తమ జీవిత కాలంలో ఏదోఒక సమయంలో దంత సమస్య బారిన పడుతుంటారు. దంత సమస్యలపై అవగా హనకు ప్రతి ఏడాది మార్చి 6న జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

కాస్మోటిక్‌ వైద్య పద్ధతులు..

ఒకప్పుడు పన్ను పుచ్చిపోతే పీకి వేయడం తప్ప, వేరే ఆలోచన ఉండేదికాదు. ప్రస్తుతం దంత వైద్యశాస్త్రం(డెంటిస్ట్రీ) బాగా అభివృద్ధి చెందడం తో పూర్తిగా పాడైన పళ్లను పీకే పనిలేకుండా రూట్‌కెనాల్‌ చేస్తున్నారు. పుచ్చిపోయిన పంటిని శుభ్రం చేసి అందులో సిమెంట్‌, సిల్వర్‌ మెట లను పెట్టి నొప్పిని తగ్గించే విధానం అందుబా టులోకి వచ్చింది. పాచిపట్టిన, గారపట్టిన పళ్లను స్కేలింగ్‌ ద్వారా శుభ్రం చేస్తున్నారు. వివిధ రకాల సమస్యలకు కాస్మోటిక్‌ ప్రొసీజర్‌తో ఆర్థో ట్రీట్‌మెంట్‌ సేవలు ఉన్నాయి. చిన్న పిల్లలకు పళ్లు పుచ్చిపోకుండా, పళ్లు ఎగుడుదిగుడుగా లేకుండా పళ్ల వరస అందంగా ఉండేలా పీడోడాం టిక్‌ ట్రీట్‌మెంట్‌ మార్కెట్‌లో అందుబాటులో ఉంది.

జీజీహెచ్‌లో ఉచిత వైద్యం....

గుంటూరు జీజీహెచ్‌కు ప్రతిరోజూ 50 నుంచి 60 మంది వివిధ రకాల దంత సమస్యలతో చికిత్స కోసం వస్తున్నారు. పెద్దాసుపత్రిలో స్పెషాలిటీ వైద్యనిపుణులు అందుబాటులో ఉండటంతో అత్యాధునిక దంత శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తు న్నారు. వారంలో పది నుంచి 15 ఆపరేషన్లు ఉచి తంగా చేస్తున్నారు.

అందుబాటులో కాస్మోటిక్‌ వైద్య సేవలు



ఒకప్పుడు ఇక్కడ దంత వైద్యం చేసుకునేవారు. ప్రజలకు దంత వైద్యంపై అవగాహన పెరిగింది. జిల్లాలో 500 మంది దంత వైద్యులు ఉండగా కేవలం నగరంలోనే వంద మంది దంత వైద్యు లున్నారు. కాస్మోటిక్‌ సేవలు రావడం, ప్రజలు దంత వైద్యంపై అవగాహన కలిగి ఉండటంతో వైద్యులకు బాగా డిమాండ్‌ పెరిగింది. ఒక్కో వైద్యుడు ప్రతిరోజు 15 నుంచి 20 మందికి సేవలు అందిస్తున్నారు.

– డాక్టర్‌ టి.రాజా, దంత వైద్య నిపుణులు, గుంటూరు

అవగాహన ఉండాలి



ప్రతి ఒక్కరు దంత సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి. పిల్లలకు తరచు సమస్యలు వస్తుంటాయి. వాటిని తల్లిదం డ్రులు గమనించి దంత వైద్యు లను సంప్రదించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టూత్‌ బ్రష్‌ మార్చాలి. ప్రతి రోజూ రెండు పూటలా దంతాలు శుభ్రం చేసుకోవాలి. ఏదైనా ఆహారం తిన్న వెంటనే నోటిలో నీరు పోసుకుని పుక్కిలించాలి. – డాక్టర్‌ చింత వాసవి, దంత వైద్య నిపుణురాలు, గుంటూరు

వెటర్నరీ విద్యార్థులపై కక్ష సాధింపు తగదు

లక్ష్మీపురం: సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న వెటర్నరీ విద్యార్థులపై వేధింపులు తగదని ఏఐఎస్‌ఎఫ్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌ జీ అన్నారు. కొత్తపేటలోని సమితి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. 2013 నుంచి వెటర్నరీ విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తే స్టైఫండ్‌ నెలకు కేవలం రూ.7 వేలు, పీజీలకు రూ.9 వేలు, పి.హెచ్‌.డికు రూ.10 వేలు ఇస్తున్నారని తెలిపారు. మెడికల్‌ విద్యార్థులకు మాత్రం నెలకు రూ.25 వేలకు పైగా చెల్లిస్తున్నారని, పశు వైద్య విద్యార్థులకు వైద్యరంగంలోని విద్యార్థులకు స్టైఫండ్‌లో ఆర్థిక వ్యత్యాసం చూపడం సరికాదని చెప్పారు. ఈనెల ...
మాట్లాడుతూ నెల రోజులుగా ఆందోళన చేస్తున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ... వీలులేదని ఉత్తర్వులు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే యూనివర్సిటీ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకుని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్‌ జిల్లా కార్యదర్శి యశ్వంత్‌, నగర కార్యదర్శి ప్రణీత్‌, అజయ్‌, చందు, అమీర్‌, సాయి గణేష్‌, జయంత్‌ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్‌ఎఫ్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

నగరంపాలెం: విధులు నిర్వర్తించే మహిళా పోలీస్‌ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్‌ కళ్యాణ మండపంలో పోలీస్‌ విభాగ మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్‌ అధికారిణి దీక్ష, జిల్లా ఏఎస్పీ(ఏఆర్‌) హనుమంతు, డీఎస్పీలు సుబ్బారావు(మహిళా పీఎస్‌), బానోదయ(దక్షిణ), అరీఫ్‌ శ్రీరామిరెడ్డి, పోలీస్‌ యూనిట్‌ ఆసుపత్రి వైద్యురాలు ఎస్తేరు రాణి, ఆంధ్ర క్రైమ్‌ హాస్పిటల్స్‌ వైద్యులు అన్వేష్‌కుమార్‌, రాజశేఖర్‌, హిమబిందు, శిరీష, తేజశ్రీ, కిమ్స్‌ హాస్పిటల్‌ వైద్యురాలు టి.మహతి, మ్యాక్సీవిజన్‌ ఐ హాస్పిటల్‌ వైద్యులు వంశీ పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌

ఐసీసీలో పెరిగిన సభ్యత్వ నమోదు

శాశ్వత గౌరవాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు



మాట్లాడుతున్న శాశ్వత గౌరవాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు

నగరంపాలెం: ది ఇండియన్‌ ఛాంబర్‌ ఆఫ్‌ కామర్స్‌ (ఐసీసీ) సభ్యత్వ నమోదుపై ఇతర రాష్ట్ర వ్యాపారుల్లో జి వల క్రేజ్‌ సంస్థ ఆధీనత (గ్రంథి కాంతారావు మాట్లాడటం సరికాదని ఐసీసీ శాశ్వత గౌరవాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు అన్నారు. జిన్నా టవర్‌ కూడలిలోని ఐసీసీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఐసీసీ అధ్యక్షుడిగా జలీవల ఎన్నికైన రుద్దరపు వెంకటేశ్వర్లు ఆరేళ్ల రెండో తేదీన జరిగిన అత్యవసర సమావేశంలో గ్రంథి కాంతారావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏ ఆలోచనతో మాట్లాడుతున్నారోనని అర్థం కావడంలేదన్నారు. 1999లో 300 మందికి సభ్యత్వం ఉండని, ప్రస్తుతం 3,020 మంది సభ్యత్వం ఉందని పేర్కొన్నారు. ఐసీసీ 65 అనుబంధ సంస్థలు ఉన్నాయని తెలిపారు. ఐసీసీలో జరిగిన ఐసీసీ ఎన్నికలు వేళ ఎక్కువ ఓట్లు లభిస్తుండటంతో వినియోగించటం వెంటనే మరమ్మతులు చేయించి వాడుకోలేక తెల్పామని చెప్పారు. దానిపై కూడా ఆవేదన రహిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. ప్రస్తుతం ఐసీసీకి రూ.1.50 కోట్ల డిపాజిట్‌ ఉండ నట్లు, వంద మందికి ఉపకార వేతనాలు పంపిణీ చేశామని అన్నారు. వ్యాపారులు ఎదుర్కొన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపామని చెప్పారు. ఆం జనేయులు అనారోగ్యంగా ఉన్నారని, సడలలేక పోవడం వల్లే ఎన్నికలు జరిగాయని మాట్లాడటం సరికాదన్నారు. గతేడాది కూడా నాలే ఎన్నికల్లో పోటీ చేసి గెలిచానని గుర్తుచేశారు. ఐసీసీకి ఏ పార్టీతో సం బంధంలేదని, అన్ని పార్టీలతో కలిసి ఉంటుందని చెప్పారు. ఉపాధ్యక్షులు కొప్పరావూరి ఏడుకొండలు, ఆతుకూరి నగేష్‌, టీటీడీ వీరాంజనేయులు, నాగిరెడ్డి, ఈసీ సభ్యులు కోట రాజేంద్రప్రసాద్‌, ఆతుకూరి వీరాంజనేయులు, అమర శ్రీనివాసరావు, మొగిలి సతీష్‌కుమార్‌, కొత్తమాసు శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి అన్నా పూర్ణచంద్రరావు, గోరంట్ల వెంకటేశ్వరస్వామి గుడి కార్యదర్శి మేడా సాంబశివ రావు పాల్గొన్నారు.

పన్ను బకాయిలు చెల్లించకుంటే చర్యలు

కమిషనర్‌ పులి శ్రీనివాసులు



నెహ్రూనగర్‌లో డ్రైయిన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్‌

నెహ్రూనగర్‌: నగరపాలక సంస్థకు సకాలంలో పన్నులు చెల్లించని కుళాయిల కనెక్షన్లను సీజ్‌ చేయడం, నివాసాలకు ట్యాప్‌ కనెక్షన్లను తొలగిస్తామని, అప్పటికీ చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్‌ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మిర్చి యార్డు, నల్లపాడు రోడ్‌, శ్యామల నగర్‌, స్తంభాల గరువు, హనుమయ్య నగర్‌, నల్లచెరువు, ఎల్‌ఆర్‌ గాంధీ నగర్‌, స్వర్ణాంధ్ర నగర్‌ తదితర ప్రాంతాల్లో కమర్షియల్‌ సంస్థ సీజ్‌, ఇతర నివాసాలకు మున్సిపల్‌ ట్యాప్‌ కనెక్షన్‌ని రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఇంజినీరింగ్‌ సిబ్బంది తొలగించారు. పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉండే వారికి జీఎంసీ నుంచి అందించే మున్సిపల్‌ ట్యాప్‌ కనెక్షన్‌, డ్రెయినేజీ కనెక్షన్‌ తొలగించడంతో పాటు విద్యుత్‌ కనెక్షన్‌ తొలగింపునకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

పిన్‌ పాయింట్‌ ప్రకారం పారిశుద్ధ్య పనులు..

నగరంలో మెరుగైన పారిశుద్ధ్యం కోసం శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, కార్యదర్శులు సకాలంలో విధులకు హాజరై పారిశుద్ధ్య పనులను పిన్‌ పాయింట్‌ ప్రకారం జరిగేలా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులు చెప్పారు. బుధవారం పాల ఆస్పత్రి దగ్గర మస్టర్‌ పాయింట్‌, నెహ్రూనగర్‌, మోతీలాల్‌ నగర్‌, ఇన్నర్‌ రింగ్‌ రోడ్‌ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పర్యటనలో కార్పొరేటర్‌ అయితెగ్గి కనకమ్మ, సీఎంహెచ్‌ఓ డాక్టర్‌ అమృతం, డీఈఈ కళ్యాణరావు పాల్గొన్నారు. నగరంలో ప్రజలకు ట్రాఫిక్‌ సమస్యలు లేకుండా ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా చేస్తున్నామని, మూడు వంతెనల వద్ద నుంచి శారదా కాలనీ రోడ్‌ విస్తరణ పనులు కూడా ప్రారంభించనున్నట్లు నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులు తెలిపారు. మూడు వంతెనల నుంచి శారదాకాలనీ వరకు చేపట్టాల్సిన రోడ్‌ విస్తరణ పనుల మార్కింగ్‌ని పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి కమిషనర్‌ పరిశీలించారు.

10న వ్యవసాయ కార్మిక, రైతు కూలీ సంఘాల ధర్నా



లక్ష్మీపురం: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10వ తేదీ వ్యవసాయ కార్మిక, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఏఐకేఎమ్‌ జిల్లా కార్యదర్శి కె.అజయ్‌ తెలిపారు. బ్రాడీపేటలోని పీఓడబ్ల్యూ భవనిలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గుంటూరులోని చుట్టుగుంటలోని వ్యవసాయ కమిషనర్‌ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వల్లెం శివాజీ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, వేల్పూరి నరసింహారావు, రైతు సంఘం నాయకులు కొల్లి రంగారెడ్డి, బి.కోటయ్య పాల్గొన్నారు.

రైల్వే సీనియర్‌ డీఓఎం దినేష్‌ కుమార్‌ రిలీవ్‌

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు రైల్వే డివిజన్‌ పరిధిలోని సీనియర్‌ డీఓఎంగా విధులు నిర్వహిస్తున్న ఎం.దినేష్‌కుమార్‌ బుధవారం రిలీవ్‌ అయ్యారు. జబల్‌పూర్‌ రైల్వే బోర్డు విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసింది. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా డివిజన్‌ సిబ్బంది, అధికారులు ఘనంగా సన్మానించారు.

'తులసి'లో జాతీయ భద్రతా దినోత్సవం



కొరిటెపాడు(గుంటూరు): జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా ఫిరంగిపురం మండలం, అమీనాబాద్‌లోని తులసి సీడ్స్‌ ఫ్యాక్టరీ ఆవరణలో బుధవారం భద్రతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తులసి సీడ్స్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ తులసి యోగిష్‌ భద్రత పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సహజంగా కార్మాగారంలో జరిగే ప్రమాదాలు ఎలా ఉంటాయి, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే అంశంపై ప్రదర్శన రూపంలో కార్మికులకు ఈ సందర్భంగా యోగిష్‌ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేట్‌ హెచ్‌ఆర్‌ వర్ల మూడి రవీంద్రకుమార్‌ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో దళిత అధికారులపై వేధింపులు

నెహ్రూనగర్‌: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళిత అధికారులే లక్ష్యంగా వేధింపులు కొనసాగుతున్నాయని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. బుధవారం ఏసీ కాలేజీ ఎదురుగా ఉన్న అంబేద్కర్‌ భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చిట్టా విద్యాసాగర్‌ మాట్లాడుతూ డీజీపీ ఉద్యోగ ఐపీఎస్‌ పీవీ సునీల్‌కుమార్‌పై కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా సస్పెండ్‌ చేయడం ఎంత వరకు కరెక్టని ప్రశ్నించారు. సస్పెన్షన్‌ ఎత్తివేసి తిరిగి ఆయన్ను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సమావేశంలో వివిధ దళిత సంఘాల నాయకులు నల్లపు నీలాంబరం, చిన్నం దేవిడ్‌ విలియమ్స్‌, ఝుక్కా దేవదాసు, తిప్పాబత్తిని గోవింద్‌, మోపర్తి శ్రీను, మధిర శేషయ్య, పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు శిక్షణ

గుంటూరు మెడికల్‌: ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్ర ఎయిడ్స్‌ కంట్రోల్‌ సొసైటీలో పని చేస్తున్న కౌన్సిలర్లకు బుధవారం గుంటూరులో శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ ఐసీటీసీ కేంద్రాల్లో పనిచేస్తున్న కౌన్సిలర్లు శిక్షణకు హాజరయ్యారు. ఏపీ సాక్స్‌ ప్రాజెక్టు డైరెక్టర్‌ డాక్టర్‌ ఎ.సిరి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీ సాక్స్‌ అధికారులు శ్రీనివాసరావు, విజయకుమార్‌, సుకుమార్‌, సాయికుమార్‌, ఎం.బాలాజీ పాల్గొన్నారు.

కఠోర శ్రమతోనే ఉన్నత విజయాలు సాధ్యం

భాష్యం వార్షికోత్సవ వేడుకలో వక్తలు



గుంటూరు ఎడ్యుకేషన్‌: కఠోర శ్రమతో ఉన్నత విజయాలు అందుకోవచ్చునని ప్రముఖ వైద్యురాలు స్వప్న శ్రీనాథ్‌ అన్నారు. భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో మార్కెట్‌ సెంటర్‌లోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఉడాన్‌ పేరుతో మూడు రోజుల పాటు గుంటూరు అర్బన్‌ జోన్‌–2(నగరాలు, పట్టాభిపురం, ఆర్టీసీ కాలనీ, ఎస్వీఎన్‌ కాలనీ, సాంబశివపేట) వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్‌ స్వప్నశ్రీనాథ్‌ మాట్లాడుతూ కష్టపడకుండా ఏది ఊరికే రాదని, కఠోర శ్రమతోనే లక్ష్యాలను సాధించగలమన్నారు. సాంబశివపేట భాష్యం బ్రాంచి పూర్వ విద్యార్థి డాక్టర్‌ ప్రసన్నజ్యోతి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను వెన్నుతట్టి నిలిచి వారిని అన్ని విధాలా ప్రోత్సహించాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అతిథులు చేతులమీదుగా జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్‌ జోన్‌–2 జెడ్‌ఓ స్వప్న, భాష్యం మెడిక్స్‌ ప్రిన్సిపాల్‌ పాతూరి బాబు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేత

గుంటూరు మెడికల్‌: మొబైల్‌ అకాడమీ కోర్సు పూర్తి చేసినందుకు పెదకాకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన పది మంది ఆశ కార్యకర్తలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌ వీరపాండియన్‌ బుధవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గుంటూరు డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ కొల్లా విజయలక్ష్మి, అడిషనల్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ అనిల్‌కుమార్‌, డాక్టర్‌ గ్రావిక్‌ బాబు తదితరులు పాల్గొన్నారు.


ప్రైవేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి

గుంటూరు ఎడ్యుకేషన్‌: ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నగరపాలకసంస్థ కమిషనర్‌ పులి శ్రీనివాసులుకు ఏపీ ప్రైవేటు స్కూల్స్‌ అసోసియేషన్‌ (అప్సా) ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బుధవారం నగరపాలకసంస్థ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసిన అప్సా ప్రతినిధులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా అప్సా రాష్ట్ర చైర్మన్‌ మేకల రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల బోర్డు పెట్టిన చోట కార్పొరేషన్‌ అధికారులు రూ.మొదవేలు జరిమానా విధిస్తున్నారని, శానిటరీ ఎన్‌ఓసీ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అప్సా కార్యదర్శి వంగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు మురళి, గుంటూరు తూర్పు, పశ్చిమ అధ్యక్షులు భానుప్రసాద్‌, వెంకట్రావు ఉన్నారు.

వేతన సవరణపై జ్యుడీషియల్‌ కమిటీ వేయాలి

గుంటూరు మెడికల్‌: 12వ వేతన సవరణపై జ్యుడీషియల్‌ కమిటీ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్‌ గవర్నమెంట్‌ ఎంప్లాయీస్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా అన్నారు. బుధవారం గుంటూరు మెడికల్‌ కాలేజీ ఆవరణలోని అసోసియేషన్‌ కార్యాలయంలో జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో చాంద్‌బాషా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు చెల్లించాలని, పెండింగ్‌ బకాయిలపై ప్రభుత్వం షెడ్యూల్‌ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్‌ కార్యదర్శి కరీముల్లా, నగర అధ్యక్షుడు నాగేశ్వరరావు, నగర ఆర్గనైజింగ్‌ కార్యదర్శి పెదరత్తయ్య, మహిళ విభాగ అధ్యక్షురాలు టి.హేమలత, షబానా సుల్తానా, సదాలక్ష్మి, సీలిమ, కళ్యాణగౌరి, రమాదేవి, వెంకటరమణ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక పోటీలు



వివిధ వేషధారణలో పోటీల్లో పాల్గొన్నవారితో ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

గుంటూరు మెడికల్‌: నిత్యం ఉద్యోగ బాధ్యతలు, ఇంటి బాధ్యతలతో బిజీగా ఉండే మహిళ ఉద్యోగులు తమలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, వారి అభిరుచులను ప్రోత్సహించేందుకు మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గుంటూరులోని ఏపీ ఎన్జీవో హోమ్‌లో బుధవారం మహిళ ఉద్యోగులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. పోటీలను ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఎంతో కొంత కళాత్మక ఉంటుందన్నారు. ఉద్యోగ బాధ్యతల్లో, పని ఒత్తిడి కారణంగా తమ అభిరుచులను ప్రదర్శించలేకపోతున్నారు. అలాంటి వారికి ఒక వేదికను ఏర్పాటు చేసి కళాభిరుచులను వ్యక్తపరిచే అవకాశం ఏపీ ఎన్జీవో కల్పించిందని పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో మహిళ చైర్‌పర్సన్‌ ఎం.రాధారాణి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ అభిరుచిని అందరికీ తెలియజేశారన్నారు. ఫ్యాన్సీ డ్రెస్‌ షో, డ్యాన్సులు, పాటలు వంటి అంశాల్లో పోటీలు నిర్వహించామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సుమారు 200 మంది మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నట్లు వెల్లడించారు. పోటీల్లో విజేతలకు మార్చి 8న జిల్లా కలెక్టర్‌ నాగలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్‌ నాగూర్‌ షరీఫ్‌, జిల్లా నాయకులు శ్యాంసుందర్‌ శ్రీనివాస్‌, రాజశేఖర్‌, వెంకటరెడ్డి, సుకుమార్‌, సూరి, కళ్యాణ్‌కుమార్‌, జానీబాషా, నాగేశ్వరరావు, మరీలు, మహిళ నేతలు శివజ్యోతి, లక్ష్మీదుర్గ పాల్గొన్నారు.